## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

గూడూరు, జనవరి 8: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని మట్టెవాడలో బుధవారం జరిగింది. గ్రామానికి బిజ్జ సత్యనారాయణ పశువులు మేపేందుకు, భార్య కూలీకి వెళ్లారు. ఈ సమయంలో ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగి మొత్తం వ్యాపించి కాలి బూడిదైంది. చుట్టుపక్కల వారు గమనించే సమయానికే ఇంట్లోని సామగ్రితోపాటు నిత్యావసరాలు పూర్తిగా కాలిపోయాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖాసీం కోరారు.

## జీపీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 8 : మండలంలోని అయోధ్య గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భజనతండాను నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుపై బుధవారం గ్రామసభ నిర్వహించినట్లు జీపీ ప్రత్యేక అధికారి, ఎమ్మార్వో భగవాన్‌రెడ్డి తెలిపారు. జీపీ ఏర్పాటుకు తండావాసుల అభిప్రాయాలను సేకరించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు చెప్పారు. పంచాయతీ సెక్రటరీ శ్రీలత, మాజీ సర్పంచ్‌లు కోల సత్యం, దుండి శ్రీను పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 8 : టీయూడబ్ల్యూజే హెచ్-143 అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు బుధవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అర్బన్ అధ్యక్షుడు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్, ఇరుకుళ్ల కిరణ్‌కుమార్, వెంకన్న, సహాయ కార్యదర్శులు రామచంద్రు, రాజ్‌కుమార్, శ్రీధర్, సభ్యులు ఆకుల నవీన్, పురుషోత్తం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, జనవరి 8 : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా నూతన కమిటీని మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో అశోక్, లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా బొక్క వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా నగేష్, ఉపాధ్యక్షుడిగా వీరభద్రం, కోశాధికారిగా శ్రీధర్, మహిళా ఉపాధ్యక్షురాలుగా మహేశ్వరీని ఎన్నుకున్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 8: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్ అన్నారు. బుధవారం పట్టణంలోని వర్సటైల్ పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని, అధిక దూరం ప్రయాణించేప్పుడు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. వెంకటరెడ్డి, పాఠశాల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# జీపీల నిర్వహణ అస్తవ్యస్తం

- నిధులు మంజూరు చేయని రాష్ట్ర ప్రభుత్వం
- సొంతంగా ఖర్చు పెడుతున్న కార్యదర్శులు
- నిధుల కొరతతో సాగని పనులు

డోర్నకల్, జనవరి 8: దేశానికి పట్టుగొమ్మలైన పల్లెల నిర్వహణ గాడి తప్పుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో జీపీల పాలన అస్తవ్యస్తమవుతోంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తండాలు, గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, పచ్చదనం, పరిశుభ్రత కోసం నెల నెలా ప్రత్యేక నిధులు కేటాయించింది. పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, వైకుంఠధామం, కంపోస్టు షెడ్డు నిర్మించింది. హరితహారంతో గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత ఉండేది. గ్రామ పంచాయతీల్లో చెత్తసేకరణకు ట్రాక్టర్ ఏర్పాటు చేసి, తడి, పొడి చెత్త సేకరించి కంపోస్టు ఎరువు తయారు చేసేవారు. వానకాలంలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి బ్లీచింగ్ ఫౌడర్, శానిటేషన్ పనులు చేయించేవారు. దీంతో సీజనల్ వ్యాధులు దరిచేరలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచినా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణకు నిధులు ఇవ్వడంలేదు. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శులే సొంత ఖర్చులు వెచ్చిస్తున్నారు. వారికి పంచాయతీ నిర్వహణతోపాటు అదనపు బాధ్యతలు అప్పగించగా ఒత్తిడి గురవుతున్నారు. జిల్లాలో 461 జీపీలు ఉన్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. జీపీ


చాప్లతండా గ్రామ పంచాయతీ కార్యాలయం

పనులపై వారి పర్యవేక్షణ లేదు. నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థికభారం పడుతోంది. ట్రాక్టర్ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణకు కార్యదర్శులు సొంతంగా ఖర్చు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులతోపాటు ప్రభుత్వం సర్వేలతో ఒత్తిడి కి గురిచేస్తోంది.

### కేసీఆర్ పల్లెలు అభివృద్ధి చేశారు



కేసీఆర్ పల్లెలు అభివృద్ధి చేశారు. నర్సరీలు, వైకుంఠధామం, కంపోస్టు యార్డు, పల్లె ప్రకృతి వనాలు నిర్మించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మిషన్ భగీరథతో తాగునీరు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచినా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేదు. ప్రస్తుతం ఉన్న పథకాలను కోత పెట్టింది.

**– అక్కి రామయ్య, తోడేళ్లగూడెం**

## బీఆర్‌ఎస్ నాయకుడికి ఘనసన్మానం


మల్లయ్యను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కురవి, జనవరి 8: మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్‌ఎస్ నాయకుడు కిన్నెర మల్లయ్య హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఎక్సలెన్స్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఈమేరకు బుధవారం ఆయనను బీఆర్‌ఎస్ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చిన్నం భాస్కర్, బీఆర్‌ఎస్ కురవి అధ్యక్షుడు కొణతం విజయ్, ఇరుగు వెంకన్న, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాలోత్ సూర్య, ఆమెడ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బర్త్ డే వేడుకల్లో రెడ్యా


శుభాకాంక్షలు తెలుపుతున్న రెడ్యానాయక్

మరిపెడ, జనవరి 8: మాజీ సర్పంచ్ తాళ్లపెల్లి శ్రీను బర్త్ డే వేడుకల్లో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మండలంలోని ఎల్లంపేటలో మాజీ సర్పంచ్ స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ శ్రీను, రాణి దంపతులను ఆశీర్వదించారు. మాజీ కోఆప్షన్ మెంబర్ అయూబ్‌పాషా, డీఎస్ రవి, వసుంధర్, గుగులోత్ శంకర్, మల్సూర్, బోడు కీరు, లాల్‌సింగ్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

మహబూబాబాద్ రూరల్, జనవరి 8 : మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. బుధవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం జరిగిందని తెలిపారు. మహిళా ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మహిళలకు భారీగా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మాచారి, డీఎఫ్‌వో విశాల్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేస్తున్నాం

మహబూబాబాద్ రూరల్, జనవరి 8 : వ్యవసాయ బావులు, బోర్ల వద్ద మోటర్లకు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ మంజూరు చేస్తున్నట్లు మానుకోట సర్కిల్ సూపరింటెండెంట్ నరేశ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ నిర్వహిస్తున్న పనులపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రాధాన్యం ఇస్తూ వ్యవసాయ సర్వీస్ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు.


కాలెండర్ ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కిషన్

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఇనుగుర్తి, జనవరి 8: మండల కేంద్రంలోని మలిశెట్టి శోభన్ ట్రావెల్స్, రైస్ మర్చంట్ నూతన కాలెండర్‌ను బుధవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అయ్యగారిపల్లి బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ మామిడి శోభన్, బైరు అశోక్‌గౌడ్, బొర్ర శ్రీనివాస్, బొల్లు సంపత్ ఉన్నారు.

## మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 8 : మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ మోదీ రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంజాబ్ రాష్ట్రంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుడు జగత్‌సింగ్ దాలైవాల్ 45రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. వెంకటేశ్వర్లు, దేవేందర్, లింగన్న, యాకన్న, వెంకన్న, మురళీ పాల్గొన్నారు.

## గుజిలితండా పాఠశాల పునఃప్రారంభం

మహబూబాబాద్ రూరల్, జనవరి 8 : జిల్లాలోని సీరోలు మండలం కొత్తూరు జీ గ్రామ పంచాయతీ పరిధి గుజిలితండా ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం కానుంది. తండాలోని ప్రాథమిక పాఠశాల పదేళ్లుగా మూతపడిన విషయాన్ని ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ దృష్టికి తీసుకెళ్లినట్లు కాంగ్రెస్ పార్టీ సీరోలు మండల ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, రాందాస్ నాయక్ తెలిపారు. దీంతో డీఈవో రవీందర్‌రెడ్డికి ఫోన్ చేసి పాఠశాలను పునఃప్రారంభించాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈమేరకు సంక్రాంతి సెలవుల తర్వాత ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఈవోను డీఈవో ఆదేశించినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత


బియ్యం అందజేస్తున్న రఘు

డోర్నకల్, జనవరి 8: మండలంలోని ముల్కలపల్లికి చెందిన కన్నెగంటి రమేష్ ఇటీవల బిడ్డ పుట్టిన నాలుగు రోజులకు అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటికే మూడేళ్ల పాప ఉండగా భార్యకు రెండో కాన్పులో ఆడ శిశువు పుట్టింది. రమేశ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కురవి మండల కేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు ఫేస్‌బుక్ ఫాలోవర్, ఇరాక్ ఆర్మీ బేస్‌లో ఉద్యోగరీత్యా ఉంటున్న మను సహకారంతో 50కేజీల బియ్యం బుధవారం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చింతమల్ల రాజు, కొత్తపెల్లి నవీన్, బండారి కార్తీక్ పాల్గొన్నారు.

## 108లో ప్రసవం.. తల్లీ బిడ్డ క్షేమం


తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలుపుతున్న 108 సిబ్బంది

నర్సింహులపేట, జనవరి 8: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఓ గర్భిణీ 108లో ప్రసవించింది. శ్రీలక్ష్మి అనే నిండు గర్భిణికి బుధవారం పురిటినొప్పులు వచ్చాయి. స్థానికులు సమాచారం ఇవ్వడంతో చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాథమిక పరీక్షలు చేసి గర్భంలో కవలలు ఉన్నట్లు గుర్తించారు. అంబులెన్సులో జిల్లా వైద్యశాలకు తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. సిబ్బంది అంబులెన్స్ నిలిపేసి ఒక పాపను క్షేమంగా సుఖ ప్రసవం చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం ఈఎంటీ దయాకర్, పైలెట్ బూర్గుల రమేశ్ జిల్లా వైద్యశాలకు తరలించారు.

## పాస్టర్స్ మండల కమిటీ ఎన్నిక

కురవి, జనవరి 8: మండలంలో మరనాత విశ్వాస సమాజం చర్చిలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండల పాస్టర్స్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు కేవీ ఆనంద్, కేఎంపీఎఫ్ఏ ఫౌండర్, మండల అధ్యక్షుడిగా ఎల్ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా హనోకు, సెక్రటరీ జాన్ వెస్లీ, జాయింట్ సెక్రటరీ రాకేశ్, ట్రెజరర్ కృపానందం, కమిటీ సభ్యులుగా టైటస్, సుమన్, ప్రభుపాల్, స్టాలిన్, మీడియా సెక్రటరీగా జాన్ మార్క్, రత్నరాజు, రికార్డ్ సెక్రటరీ జాన్‌పీటర్, ప్రధాన సలహాదారులుగా జితేందర్‌రెడ్డి, బాలరాజు, ప్రకాశ్‌బాబు, సువర్ణ రాజు, క్రీస్తుదాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కేయూలో పాఠ్య ప్రణాళికా అధ్యక్షుల నియామకం

హనుమకొండ చౌరస్తా, జనవరి 8 : కాకతీయ విశ్వవిద్యాలయ బోటనీ విభాగ పాఠ్య ప్రణాళికా అధ్యక్షుడిగా ఒప్పంద అధ్యాపకుడు కరుణాకర్‌రావును నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కరుణాకర్‌రావు గతంలో ఆర్ట్స్ కాలేజీ బోటనీ విభాగ ఇన్‌చార్జిగా, దూరవిద్యా కేంద్రం సైన్స్ విభాగాల అసిస్టెంట్ డైరెక్టర్‌గా, ఎంఎస్సీ కోర్స్ కో ఆర్డినేటర్‌గా కూడా పనిచేశారు. 40 పరిశోధన పత్రాలను జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించారు. ఈ పదవిలో తిరిగి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగనున్నారు.


షాపుల్లో మంజాను పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

## చైనా మాంజా అమ్మితే చర్యలు తప్పవు

కొత్తగూడ, జనవరి 8: ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వజాహత్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో చైనా మంజా విక్రయాలపై అటవీశాఖ అధికారులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చైనా మాంజాతో మనుషులతోపాటు పక్షులకు ప్రమాదం ఉందన్నారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో చైనామంజా వినియోగాన్ని నిషేధించినట్లు తెలిపారు. చైనామాంజా వినియోగించినా, అమ్మినా, రవాణా చేసినా 100 డయల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. సెక్షన్ ఆఫీసర్ రాజేశ్, బీట్ ఆఫీసర్ అశోక్, రాకేశ్, శ్రీనివాస్, రవి కుమార్ పాల్గొన్నారు.


బయ్యారం: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై తిరుపతి

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్/బయ్యారం, జనవరి 8: సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని టౌన్ సీఐ దేవేందర్ అన్నారు. బుధవారం పట్టణంలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డిజిటల్ అరెస్ట్‌లో భాగంగా సైబర్ నేరస్తులు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్లుగా సీబీఐ, వివిధ రాష్ట్రాల పోలీసులమని, ఈడీ, నార్కో, కస్టమ్ ఆఫీసర్లుగా వీడియో కాల్స్ చేస్తారని వివరించారు. ఏ ప్రభుత్వ అధికారి కూడా విచారణ కోసం కాల్స్, వీడియో కాల్స్ చేయరని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సైబర్‌క్రైమ్ జరిగితే 1930కు కాల్ చేయాలని తెలిపారు. కాగా, బయ్యారం మండలం గంధంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై తిరుపతి బుధవారం అవగాహన కల్పించారు. ఇటీవల సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ ఫోన్ వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.

# పనులు జాప్యం.. అభివృద్ధి శూన్యం

**బీఆర్‌ఎస్ నాయకులు ఐలయ్య, రామచంద్రయ్యశర్మ**


విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నేతలు ఐలయ్య, రామచంద్రయ్యశర్మ

పెద్దవంగర, జనవరి 8: కేసీఆర్ పాలనలో నిధులు మంజూరు చేయగా మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడం లేదని, పనులు జాప్యం.. అభివృద్ధి శూన్యం అన్నట్లుగా తయారైందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈ.ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వి.రామచంద్రయ్యశర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కేసీఆర్ ప్రభుత్వంలో మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినప్పటికీ, ఆయా పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేయకపోవడంపై మండిపడ్డారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఏడాదిగా పీహెచ్‌సీ నిర్మాణానికి స్థల సేకరణ చేయడంలేదన్నారు. దీంతో వైద్య సేవలు అందక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిట్యాల జీపీలో గత ఏడాది రూ.1.90కోట్ల నిధులతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేసినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించలేదని, దీంతో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక రైతులు ఇబ్బందిపడుతున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలో మహిళా సంఘాల కోసం మండల మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి స్థలం సేకరించి రూ.10లక్షల ఎస్‌డీఎఫ్ మంజూరు చేసినా పనులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. తొర్రూరులో పోస్ట్‌మార్టం చేసే డాక్టర్లు లేక మార్చురీ మూతబడిందని తెలిపారు. దీంతో పోస్ట్‌మార్టం కోసం మహబూబాబాద్, వర్ధన్నపేట వెళ్లాల్సిన దుస్థితి ఉందని మండిపడ్డారు. మాజీ సర్పంచ్‌లు భాస్కర్‌రావు, పటేల్‌నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకట్రామయ్య, నాయకులు సంజయ్, గంగాధర్‌యాదవ్, రవి, శంకర్, బోజ్యానాయక్, సోమ నర్సయ్య, యాకయ్య, స్వామి, సతీష్, యూత్ నాయకులు హరీశ్‌యాదవ్, అనుదీప్, సతీష్ పాల్గొన్నారు.

# మాదిగ విద్యార్థి, యువగర్జన సభ విజయవంతం చేయాలి

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి**


కురవి: నియామక పత్రాన్ని అందుకుంటున్న శ్రీను

మహబూబాబాద్ రూరల్, జనవరి 8 : ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో జరిగే మాదిగ విద్యార్థి, యువగర్జన సభను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, జనాభా దమాషా ప్రకారం మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలనే న్యాయమైన డిమాండ్‌తో మూడు దశాబ్దాలుగా విద్యార్థులు, యువకులు, మేధావులు, జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం నడుస్తోందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి మాదిగలకు న్యా యం చేస్తామని మోదీ 2024 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఓట్లు దండుకున్నారని తెలిపారు. అగ్రవర్ణాలు ఎలాంటి ఉద్యమం చేయకుండానే వారికి 10శాతం రిజర్వేషన్ కల్పించి పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. నరేష్, దర్శనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్, వెంకన్న, ఉప్పలయ్య, నాగరాజు, శ్రీధర్, స్వామి పాల్గొన్నారు.

### మాదిగ జేఏసీ మండల అధ్యక్షుడిగా శ్రీను

కురవి : మాదిగ జేఏసీ మండల అధ్యక్షుడిగా మండలంలోని స్టేషన్ గుండ్రాతిమడుగుకు చెందిన చెరుకుపల్లి శ్రీనును నియమించినట్లు మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు.

## సదస్సును విజయవంతం చేయాలి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాదిగ మేధావుల సంఘ నాయకులు

తొర్రూరు, జనవరి 8: ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని కోరుతూ వచ్చేనెల 7న నిర్వహించే 'వెయ్యి గొంతులు.. లక్ష డప్పులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్యమాదిగ, ప్రముఖ వైద్యుడు విజయ్‌కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈనెల 11న హైదరాబాద్‌లో నిర్వహించే ఎస్సీ వర్గీకరణకు సంఘీభావ సదస్సును విజయవంతం చేయాలని రూపొందించిన కరపత్రాలను బుధవారం తొర్రూరు గెస్ట్‌హౌస్‌లో మాదిగ ఉద్యోగుల సమాఖ్య తొర్రూర్ డివిజన్ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికాయల సురేందర్ మాదిగ, కుంటకొమ్ము భిక్షపతి మాదిగ, డాక్టర్ ఉపేందర్ మాదిగ, ఈదురు రమేశ్, ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉపేందర్ మాదిగ, గుండాల రంజిత్ మాదిగ, ఎర్ర వెంకన్న మాదిగ, బందు యాకయ్య మాదిగ, జైవిరామ్ మాదిగ, ఐత కృష్ణమాదిగ, మంగళపల్లి యాకయ్య మాదిగ పాల్గొన్నారు.

# టూరిజం ప్రదేశాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి**


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, వేదికపై ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, అధికారులు

పాలకుర్తి, జనవరి 8: పాలకుర్తిలోని సోమేశ్వరాలయం, వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పాలకుర్తి, వల్మిడి, బమ్మెర పర్యాటక ప్రాంతాలతోపాటు సోమేశ్వరస్వామి ఆలయం, వల్మిడి ఆలయాల అభివృద్ధిపై పనులపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మా ట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పర్యాటక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వల్మిడిలో కల్యాణ మండపం, వాల్మీకి మహాముని మెమోరియల్ స్టాచ్, అదనపు గదుల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. బమ్మెర పోతన పర్యాటక పనులకు రీటెండర్ పిలవాలని సూచించారు. సోమేశ్వరాలయంలో పని చేసే సిబ్బందిలో బదిలీ చేపట్టాలని ఆదేశించారు. ఆలయ సిబ్బంది విధుల్లో ఆలసత్వం వహిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వల్మిడి, పాలకుర్తి ఆలయాల భూములను కాపాడాలని సూచించారు. అనంతరం వల్మిడిలో ఎస్సీకాలనీలో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దళితులు తమకు ఇందిరమ్మ ఇళ్లు కావాలని కోరగా మంజూరు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించం : కలెక్టర్

పాలకుర్తి, జనవరి 8: పాలకుర్తి సోమేశ్వరాలయంలో ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తానని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హెచ్చరించారు. నెల రోజుల్లో ఆలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు చేపడుతామన్నారు. సోమేశ్వరాలయంలో కొబ్బరికాయల టెండర్ బకాయిదారులు ఈ నెల 31వ తేదీలోగా చెల్లించకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు వారికి సంబంధించిన ఆస్తులను సీజ్ చేస్తామన్నారు. పాలకుర్తి, వల్మిడి, బమ్మెర పర్యాటక పనుల్లో వేగం పెంచుతామన్నారు. కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లులు ఇప్పించి పనుల పురోగతికి చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి, ఆర్‌డీవో డీఎస్ వెంకన్న, జిల్లా టూరిజం అధికారి వెంకట్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఈలు రాజేంద్ర, అశోక్, పీఆర్‌డీఈ చారి, కాంట్రాక్టర్ కోడూరు నర్సింహారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, అర్చకులు డీవీఆర్ శర్మ, చైర్మన్ వాసూరి రవి, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మంజుల పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కురవి, జనవరి 8: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) క్యాలెండర్ కురవి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎండీ వాహిద్, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్‌యాకూబ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే సర్కారు బడులను బలోపేతం చేయాలన్నారు. గురుకులాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలని, ఉదయం, సాయంత్రం అల్పాహారం అందిస్తూ సెమీ రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రభుత్వ బడులు నడపాలన్నారు. విద్యారంగ పటిష్టతకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని, ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు పీ మంజుల, ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్‌కుమార్, ఎస్ శైలజ, ప్రదీప్, బాలరాజు, రమ్య, లక్ష్మయ్య, శ్రీధర్, మాధవి, యాకమ్మ, రామకృష్ణ, అష్మత్‌పాషా, వరప్రసాద్, రాజు, రవీందర్, లక్ష్మి, అమర్‌సింగ్, వీరభద్రం పాల్గొన్నారు.

### పీఆర్టీయూ క్యాలెండర్..

టీఎస్ పీఆర్టీయూ క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో కాంప్లెక్స్ హెచ్‌ఎం వాహిద్, మోద్గులగూడెం పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణచారి బుధవారం ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నిమ్మ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, సీతారాములు, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్యామలదేవి, మాధవాచారి, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు సూరం భాస్కర్, శివప్రసాద్ పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

## 11 నుంచి చాగల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 8 : స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు మండలంలోని చాగల్‌లో రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వాగత్ యూత్ గౌరవాధ్యక్షుడు పోగుల సారంగపాణి, అధ్యక్షుడు కూనరాజు, కోశాధికారి అన్నెపు అనిల్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కబడ్డీ అసోసియేషన్ నేతృత్వంలో చాగల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో 16 ఏళ్లుగా రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహించి ఎంతో మంది క్రీడాకారులకు చేయూతనిచ్చామన్నారు.